


epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక




సంపుటి : 19 సంచిక : 127 | 28-07-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | published from Nalgonda, circulated throughout Telanagana state | పేజీలు : 12 వెల: రూ. 1.00

# హైకోర్టు సంచలన నిర్ణయం..
# హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్

**అక్షరకలం హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు – మిగతా2లో...




## ప్రభుత్వ సేవలకు ఇక ఒకే సర్టిఫికెట్..
## తెలంగాణలో 'కుటుంబ రిజిస్టర్'

2

- పభుత్వ సేవల కోసం తెలంగాణలో కొత్తగా కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్

- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు



2

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు కిషన్ రెడ్డి

## రాజీనామా తర్వాత పార్లమెంట్‌లో తొలిసారి.. ధర్మేంద్ర ప్రధాన్

- రాజీనామా తర్వాత పార్లమెంట్‌కు వచ్చిన ధర్మేంద్ర ప్రధాన్
- ప్రధాన్‌కు 'జిందాబాద్' నినాదాలతో స్వాగతం పలికిన ఎన్డీయే ఎంపీలు
- విద్యార్థులపై దౌర్జన్యం జరిగిందంటూ విపక్షాల ఆందోళన
- హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- దేశ వ్యతిరేక శక్తులను నివారించడానికే రాజీనామా చేశానన్న ప్రధాన్

**అక్షరకలం న్యూఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన బీజేపీ ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్, ఇవాళ తొలిసారి పార్లమెంట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి అనూహ్య రీతిలో ఘన స్వాగతం లభించింది. మరోవైపు విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం జరిగిందంటూ విపక్షాలు పార్లమెంట్ ప్రాంగణంలోనే నిరసనకు దిగాయి. దీంతో పార్లమెంట్‌లో భిన్నమైన వాతావరణం

– మిగతా2లో...



- ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీజేపీ ఆరోపణ
- ఢిల్లీ వెలుపల నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలన్న కాక్రోచ్ జనతా పార్టీ
- హామీలు అమలు చేయకుంటే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరిక




## కేసులు ఎత్తివేయకుంటే...
## కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక


## తత్కాల్ టికెట్ల కోసం పశ్చిమ మధ్య రైల్వే కొత్త రూల్స్...
## ఆగస్టు 1 నుంచి మారనున్న టోకెన్ల విధానం!

- పశ్చిమ మధ్య రైల్వేలో తత్కాల్ టికెట్లపై కొత్త టోకెన్ విధానం
- ఏసీ, నాన్-ఏసీ టోకెన్ల జారీ సమయాల్లో మార్పులు

2

- తిరుపతి అర్బన్ లో 65 ఏళ్ల వృద్ధురాలికి కరోనా పాజిటివ్
- కుటుంబ సభ్యులకు వైరస్ లక్షణాలు లేవన్న అధికారులు
- రాష్ట్రంలో 49కి చేరిన కోరోనా కేసులు

2



## తిరుపతిలో కలకలం..
## తొలి కరోనా కేసు నమోదు

అక్షరకలం తెలుగు దినపత్రిక

## రాజీనామా తర్వాత తొలిసారి.. ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం

-మొదటి పేజీ తరువాయి

కనిపించింది. ఇవాళ ఉదయం ప్రధాన్ పార్లమెంట్ ప్రాంగణంలోకి రాగానే.. మకార్ ద్వార్ వద్ద గుమిగూడిన బీజేపీ, ఎన్డీయే ఎంపీలు 'ధర్మేంద్ర ప్రధాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఆయనను గౌరవసూచకంగా లోపలికి తీసుకెళ్లి, సంప్రదాయ టోపీని బహూకరించారు. ఈ క్లిష్ట సమయంలో తమ నేతకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నామని అధికార కూటమి ఈ చర్య ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపింది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. నీట్ ఆందోళనల సందర్భంగా జులై 20న విద్యార్థులు చేపట్టిన 'సంసద్ చలో' యాత్రపై పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ, 'శిక్షా చోరీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ నిరసనలో పాల్గొన్నారు. విద్యార్థులపై పెట్టిన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. విద్యార్థులపై పోలీసుల చర్యల విషయంలో హోంమంత్రి స్పందించే వరకు సభా కార్యకలాపాల్లో పాల్గొనకూడదని విపక్షాలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలోని లోపాలపై దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ గందరగోళాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా నిరోధించడానికే తాను తప్పుకుంటున్నట్లు ప్రధాన్ తన రాజీనామా సందర్భంగా పేర్కొన్నారు.

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి

**అక్షరకలం న్యూఢిల్లీ:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన స్వార్థ రాజకీయాల కోసం సింగరేణిని వాడుకుని, దానికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థలో 49 శాతం వాటా, తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్న ఆయన... కేసీఆర్ పాలనలో సింగరేణిని ఒక రాజకీయ వేదికగా మార్చేసి, దాని ఆదాయానికి కోలుకోలేని గండి కొట్టారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిని పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ సింగరేణి పరిస్థితిలో పెద్దగా మార్పు ఏమీ రాలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, సింగరేణి పునరుద్ధరణకు, కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## నార్కట్‌పల్లిలో విద్యార్థుల మహాధర్నా

**-ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్**



**అక్షరకలం ; నార్కట్‌పల్లి**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10,000 కోట్లను తక్షణమే విడుదల చేయాలని మరియు జీవో నెంబర్ 9 ఆర్ఆర్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో విద్యార్థులతో భారీ మహాధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ?ధర్నా సమయంలో విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కొందరు విద్యార్థులు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ?ఫీజు బకాయిలు పడటంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా రంగానికి తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ. 5 లక్షల 'విద్యార్థి భరోసా కార్డు'ను వెంటనే అమలు చేయాలని అన్నారు ?ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్, బీజేపీ నాయకులు పల్లపు దుర్గయ్య, బిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్ష విద్యార్థి, బీసీ సంఘాల నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు సంచలన నిర్ణయం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

-మొదటి పేజీ తరువాయి

చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టులు, న్యాయవ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## కేసులు ఎత్తివేయకుంటే..: కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

**అక్షరకలం న్యూఢిల్లీ:**

నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. "బీజేపీ లేదా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలోనే మేము మా దేశవ్యాప్త ఆందోళనను విరమించుకున్నాం. అయితే, ప్రస్తుతం వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకుని, అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేసేలా చూడాలని కోరారు. మంగళవారం లోగా లిఖితపూర్వక హామీ ఇస్తామన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఒకవేళ హామీలను గౌరవించకపోతే తదుపరి కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కంద్ర మంత్రులతో జరిపిన చర్చల అనంతరం సీజేపీ తన 36 రోజుల సుదీర్ఘ ఆందోళనను శనివారం విరమించుకున్న విషయం తెలిసిందే. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై నమోదైన కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వ హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఢిల్లీలో నమోదైన సుమారు 15 ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణపై ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఆదేశాలు వచ్చాకే తదుపరి చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మరోవైపు, బీహార్‌లోని సివాన్‌లో నిరసనకారులపై ఏకే-47 ఎక్కుపెట్టిన ఒక కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు

## తిరుపతిలో కలకలం.. తొలి కరోనా కేసు నమోదు

-మొదటి పేజీ తరువాయి

**అక్షరకలం ఆంధ్రప్రదేశ్ :**

ఆంధ్రప్రదేశ్ లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా తిరుపతిలో తొలి కరోనా కేసు నమోదయింది. తిరుపతి అర్బన్ ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కోవిడ్ పాజిటివ్‌గా తేలడంతో తిరుపతిలో మొదటి కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా, జూలై 23న నిర్వహించిన పరీక్షల్లో కరోనా నిర్ధారణ అయింది. అయితే ఆమె కుటుంబ సభ్యులకు జరిపిన పరీక్షల్లో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని వైద్యారోగ్య శాఖ స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కూడా కేసుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే ఏపీలో మరో 10 మందికి పైగా కరోనా బారిన పడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 49కి చేరగా, ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 24 మంది చికిత్స పొందుతున్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొత్త కేసులు వెలుగుచూడగా... కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనాతో నలుగురు మృతి చెందినట్లు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

# ప్రభుత్వ సేవలకు ఇక ఒకే సర్టిఫికెట్.. తెలంగాణలో 'కుటుంబ రిజిస్టర్'

-మొదటి పేజీ తరువాయి

**-మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

**-రేషన్ కార్డు డేటా ఆధారంగా ఈ రిజిస్టర్‌ను నిర్వహించనున్న ప్రభుత్వం**

**అక్షరకలం హైదరాబాద్ :**

ప్రభుత్వ పథకాలు, సేవలు పొందడంలో పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్' విధానాన్ని ప్రవేశపెట్టనుంది. దీనివల్ల ప్రభుత్వ సేవలకు



అవసరమైన కుటుంబ సభ్యుల వివరాల కోసం వేర్వేరు ధ్రువపత్రాలను సమర్పించాల్సిన అవసరం తప్పుతుంది. ఈ నూతన విధానం ప్రకారం, ప్రస్తుతం ఉన్న ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) డేటాబేస్‌తో అనుసంధానం చేస్తూ ఎలక్ట్రానిక్ ఫ్యామిలీ రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. రేషన్ కార్డు సంఖ్యనే కుటుంబ రిజిస్టర్ గుర్తింపు సంఖ్యగా పరిగణిస్తారు. ఇందులో కుటుంబ పెద్ద పేరు, సభ్యుల వివరాలు, వయసు, చిరునామా వంటి అంశాలు నమోదై ఉంటాయి. పౌరులు మీ-సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబంలోని వయోజన సభ్యులలో ఎవరైనా ఈ దరఖాస్తును సమర్పించవచ్చు. దరఖాస్తుదారుడి వివరాలను రేషన్ కార్డు డేటాతో తహసీల్దార్ పరిశీలించిన అనంతరం, రెండు రోజుల్లో డిజిటల్ సంతకంతో కూడిన ధ్రువపత్రాన్ని జారీ చేస్తారు. అయితే, ఈ సర్టిఫికెట్ కేవలం కుటుంబ సభ్యుల వివరాలు ధ్రువీకరణకు మాత్రమేనని, దీని ద్వారా ఆస్తి హక్కులు, చట్టపరమైన వారసత్వం లేదా ప్రభుత్వ పథకాలకు నేరుగా అర్హత లభించదని అధికారులు స్పష్టం చేశారు.

## తత్కాల్ టికెట్ల కోసం పశ్చిమ మధ్య రైల్వే కొత్త రూల్స్.. ఆగస్టు 1 నుంచి మారనున్న టోకెన్ల విధానం!

-మొదటి పేజీ తరువాయి

**-టోకెన్ల కోసం ఆధార్, ఫోటో ఐడీ తప్పనిసరి**

**-కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడమే లక్ష్యమన్న రైల్వే అధికారులు**

**అక్షరకలం న్యూఢిల్లీ :**

రైల్వే స్టేషన్లలో తత్కాల్ టికెట్ల కోసం గంటల తరబడి క్యూలలో వేచి చూసే ప్రయాణికులకు పశ్చిమ మధ్య రైల్వే ఊరటనిచ్చే వార్తను అందించింది. కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించడంతో పాటు, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 2026 ఆగస్టు 1 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్ కోసం సవరించిన టోకెన్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది.(నూతన నిబంధనల ప్రకారం, ఏసీ క్లాసుల కోసం ఉదయం 8:30 నుంచి 9:00 గంటల మధ్య, నాన్-ఏసీ (స్లీపర్) క్లాసుల కోసం ఉదయం 9:00 నుంచి 9:30 గంటల మధ్య టోకెన్లు జారీ చేస్తారు. ప్రతి కౌంటర్‌లో ఏసీ క్లాసుకు గరిష్ఠంగా 10, నాన్-ఏసీకి 15 టోకెన్లు కేటాయిస్తారు. అయితే, రద్దీ తీవ్రతను బట్టి ఈ సంఖ్యను సవరించే అధికారం స్థానిక అధికారులకు ఉంటుంది. గతంలో టోకెన్లు ఆలస్యంగా జారీ చేయడం వల్ల ప్రయాణికులు రెండుసార్లు కౌంటర్‌కు రావాల్సి వచ్చేది. కొత్త సమయాల వల్ల ఆ సమస్యకు పరిష్కారం లభించనుంది. టోకెన్ల జారీలో పారదర్శకతను పెంచేందుకు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు కఠిన నిబంధనలను రూపొందించారు. టోకెన్ పొందే ప్రయాణికులు తమ ఆధార్ కార్డుతో పాటు ప్రభుత్వం జారీ చేసిన మరో గుర్తింపు కార్డును తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ టోకెన్లు బదిలీ చేయడానికి వీలుండదు. స్వయంగా ప్రయాణించే వారికి లేదా తమ కుటుంబ సభ్యులకు టికెట్లు బుక్




చేసుకునే వారికి (కేటగిరీ-ఏ) మొదటి ప్రాధాన్యత కల్పిస్తారు. ఈ మార్పులను కోటా డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సౌరభ్ జైన్ ధృవీకరించారు. కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా రామావత్ రాజు నాయక్ ఎన్నిక

**అక్షరకలం, చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెంకం భావి తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించ బడింది. ఈ సమావేశంలో పార్టీ నాయకు లు,కార్యకర్తలు గ్రామ పెద్దల సమక్షంలో రామావత్ రాజును ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామావత్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ



అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పానుగోతు వసంత బాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కరంటోతు విజయభాస్కర్,కరంటోతు రవి,కార్యదర్శి హతీరామ్,కార్యదర్శి కరంటోతు రమేష్ ,పార్టీనా యకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లీడర్లు,పెద్ద సంఖ్యలో పాల్గొని రామావత్ రాజుకు అభినందనలు,తెలిపారు.

# 20, 21, 22, 24 వార్డులలో ఓటర్ల జాబితా సర్వేపై ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మిక తనిఖీ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-**

ఓటర్ల జాబితా నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో సోమవారం ఇల్లందు పట్టణంలోని 20,21, 22, 24వ వార్డుల్లో బి ఎల్ ఎ లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.వార్డు కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, మొహమ్మద్ జాఫర్, శృతి శ్రీనివాస్, నీలపు రమేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వేలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని, బి ఎల్ ఎ లు నింపుతున్న ఎస్ ఐ ఆర్, ఫార్మ్స్ను, ఓటర్ల వివరాల నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రధాన లక్ష్యమని, బి ఎల్ ఎ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలనీ సూచించారు. ప్రతి ఇంటినీ సందర్శించి కొత్త ఓటర్ల నమోదు, పేర్లలో తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి పనులను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ఫార్మ్స్ నింపడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని బి ఎల్ ఎ, బి ఎల్ ఓ ల ను ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ మాట్లాడుతూ తమ వార్డులో ఓటర్ల నమోదు ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా చేపడుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అర్హులందరికీ ఓటు హక్కు అందేలా బి ఎల్ ఎ ల సర్వేను నిరంతరం పర్యవేక్షిస్తామని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, 7వ



వార్డు కౌన్సిలర్ గొపగాని రాజు గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు చిల్లా శ్రీనివాస్, ఆలేటి చిన్ని, పొట్ల శీను, సిహెచ్. రమేష్, బి ఎల్ ఎ లు కోలపురి ఝాన్సీ, సందీప్, బి ఎల్ ఓ లు అజ్మీర సక్కుబాయి, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం,

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-**

ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం పేగ ళ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన టేకులపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు లక్కినేని శ్యాంబాబు ఆహ్వానం మేరకు ఇల్లందు శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు లక్కినేని శ్యాం బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలందరి సమక్షంలో నూతన కాంగ్రెస్ కమటి అధ్యక్షులు శ్యాం బాబు ను పరిచయం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం అని అన్నారు.



ప్రజా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కార్యకర్తలు వారధిలా పనిచేయాలని, శ్యాంబాబు కు అండగా నిలవాలని,పార్టీ బలోపేతానికి దోహదపడా లని కాంగ్రెస్ పార్టీ సైనికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్,రాంబాబు, స్థానిక సర్పంచ్ కోరం చంటి, జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు కాలే ప్రసాద్, ఇల్లెందు మునిసిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ శివలాల్, పలు గ్రామల సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.

**-సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం.**

**-సిపిఎం సర్వేలో తేలిన సమస్యలు.**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిలా ప్రతినిధి:-**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు మండలంలోని కొమరారం ప్రభుత్వ పాఠశాల లో సర్వే నిర్వహించారు. సిపిఎం పార్టీ సర్వేలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ దెబ్బతిన్నదని,ఈ పాఠశాలలో హెడ్మాస్టర్, హిందీ పండిట్ లేకపోవడం వల్ల టెన్త్ క్లాస్ ఫలితాలలో ఉత్తీర్ణత శాతం తగ్గుతుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ తెలిపారు. వెంటనే హిందీ పండిట్ ని పూర్తిస్థాయి ప్రధానోపాధ్యాయుల్ని నియమించాల్సిందిగా డీఈవో కు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రొంపేడు గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల సమస్యలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. రొంపేడు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు మధ్యాహ్నం చెట్ల కింద నిలబడి కొంతమంది, షెడ్లలో మరికొంత మంది కూర్చొని భోజనాలు చేయడం కనిపించిందని, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు డైనింగ్ హాల్ నిర్మించాలని ఐటీడీఏ పీవో కు పత్రికాముఖంగా తెలిపారు. ఈ ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం లోపంగా ఉందని దీనివల్ల పిల్లలు భోజనాలు చేస్తుంటే కోతులు పిల్లల పైకి ఎగబడుతున్నాయని,చెట్ల కింద భోజనాలు చేస్తుంటే చెట్లపై నుండి క్రిమి కీటకాలు భోజనంలో



పడుతున్నాయని, 600 మంది కి పైగా విద్యార్థినిలు ఉన్న ఈ ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ విచారకరమని యుద్ధ ప్రాతిపదిక మీద వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు సుడిగాలి వెంకట నరసయ్య ఎస్కే ఖాదర్ సత్యనారాయణ కోరి సలీమా వెంకన్న తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సులానగర్ పీహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య.



**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య బుధవారం ఉదయం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను నేరుగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు, మందులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా, ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచే విధంగా పనిచేయాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా. కంచర్ల వెంకటేష్, స్థానిక సర్పంచ్ పూల్ బంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**-15 ఏళ్ల తర్వాత పూర్వ మిత్రులు ఒకే వేదికపై**






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఖమ్మం నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో ఘనంగా జరిగింది. 15 ఏళ్ల తరువాత పూర్వ విశ్రాంత ఉద్యోగులు ఒకచోట కలుసుకొని విధి నిర్వహణలో ఉన్నప్పుడు వారు చేసిన ఉద్యోగ బాధ్యతలను, సేవలను, తీపి గుర్తులను, జ్ఞాపకాలను, గుర్తు చేసుకుంటూ ఆడి పాడి అలరిస్తూ నెమరేసుకున్నారు. పదవి విరమణ పొందిన తర్వాత అందరూ ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడ్డారు, ఎన్నోసార్లు కలుద్దామనుకున్న ఎవరు అందుబాటులో లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాల్లో, జిల్లాలలో ఉండడం వలన కలవలేకపోయారు. కానీ ఏదో ఒకరోజు పూర్వ ఉద్యోగులను ఖచ్చితంగా కలవాలనే తపనతో ఉన్నవారికి ఆదివారం గ్రాండ్ గాయత్రి హోటల్ వేదికగా మారింది. ఈ కార్యక్రమానికి బాధ్యులుగా వ్యవహరించిన కెఎస్ గోపాల్, కాశబోయిన అనంతరాములు ను తోటి మిత్రులు ఘనంగా సత్కరించి, సన్మానించి అభినందించారు.

# పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి**

**అక్షర కలం/ ఉమ్మడి ఖమ్మం బ్యూరో:**



దేశ పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లోక్ సభలో ప్రశ్నించారు. దేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలైన హిల్ స్టేషన్లు, తీర ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలపై ఎలాంటి దృష్టి పెట్టారో వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ?మౌలిక సదుపాయాల కల్పన, నీటి కొరత వంటి సమస్యల నివారణ బాధ్యత ప్రధానంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగాలదేనని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించే సమయంలో పర్యాటక ప్రాంతాల సామర్థ్యాన్ని అంచనా వేయాలని, రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, దీనికోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# శిల్పంతోనే కవిత అజరామరం



తెలుగు సాహిత్య చరిత్రలో వచన కవితా ఆవిర్భావం ఒక చారిత్రక అవసరం. ఛందస్సుల సంకెళ్ళను తెంచుకుని, సామాన్యుడి భాషలో, ఆధునిక భావాలను ప్రకటించే సాధనంగా ఇది రూపుదిద్దుకుంది. అయితే ఛందస్సు లేనంత మాత్రాన వచన కవితకు నియమాలు లేవని భావించలేం. పద్యానికి గణాలు ఎలాగో, వచన కవితకు 'శిల్పం' అలా ప్రాణాధారం. వస్తువు ఎంత గొప్పదైనప్పటికీ, సరైన శిల్పం తోడు కాకపోతే కేవలం వార్తగానో, నినాదంగానో మిగిలిపోతుంది. కవిత్వానికి కళాత్మకతను, గాఢతను, సార్వకాలికతను చేకూర్చేది శిల్పమే. కవిత్వంలో శిల్పం అంటే 'అభివ్యక్తి నైపుణ్యం'. ఒక వస్తువును కవిత్వంగా మలిచే క్రమంలో కవి అనుసరించే పద్ధతి, పదాల ఎంపిక, భావాల అమరిక – వీటన్నింటి కలయికే శిల్పం. ఆంగ్లంలో దీన్ని 'క్రాఫ్ట్' లేదా 'టెక్నిక్' అని పిలుస్తారు. పాశ్చాత్య విమర్శకుడు ఎజ్రా పౌండ్ "కవిత్వం అనేది ఒక శక్తివంతమైన భాషా ప్రయోగం" అంటాడు (గ్రాశీవ్‌తీఎ ఱం శ్రీఖఅస్త్రబఖుస్త్రవ ఎష్త్రుఖతీస్త్రవఎ ఇష్‌త్ర ఎముఖఅఱఅస్త్ర్‌ శ్‌ త్రవ బ్‌ఎశీర్‌ ఎవస్త్రతీవవ). ఆ శక్తిని ప్రసాదించేది శిల్పమే. వచన కవితా శిల్పంలో అత్యంత ప్రధానమైన లక్షణం క్లుప్తత. గద్యంలో వివరణకు తావుంటుంది, కానీ కవిత్వంలో సూచన మాత్రమే ఉండాలి. ఒక పెద్ద వృక్షాన్ని విత్తనంలో దాచినట్లుగా, ఒక భారీ అనుభూతిని ఒక చిన్న వాక్యంలో ఇమడ్చడమే క్లుప్తతలోని పరమార్థం. అనవసరమైన విశేషణాలను, వ్యర్థ పదాలను తొలగించినప్పుడే కవితకు పదును వస్తుంది. ఈ పదునే పాఠకుడి హృదయం లోకి చొచ్చుకుపోతుంది. క్లుప్తతతో పాటు కవితకు ఉండాల్సిన మరో లక్షణం గుప్తత. ప్రతి విషయాన్ని అరటిపండు వలిచి పెట్టినట్లు చెప్పేస్తే అది వ్యాసమవుతుంది. కవిత్వం ఎప్పుడూ కొంత రహస్యాన్ని తనలో దాచుకోవాలి. "కప్పి చెప్పేది కవిత్వం, విప్పి చెప్పేది విమర్శ" అంటారు సినారె. కవిత్వానికి ఆప్తత అనేది ఒక ఆత్మ వంటిది. కవి చెప్పే మాట పాఠకుడికి పరాయిదిగా అనిపించకూడదు. తన ఇంట్లో జరిగిన సంఘటనలాగో, తన గుండెల్లో మెదిలిన ఆవేదనలాగో అది అనిపించాలి. ఈ ఆప్తత సాధించాలంటే కవి వాడే భాష పాఠకుడికి సన్నిహితంగా ఉండాలి. సామాన్యుడి గొంతుకను పట్టుకోవాలి. అదే సమయంలో, కవిత్వంలో 'వక్రత' కూడా అవసరమే. లోకంలో అందరూ చూసే వస్తువునే కవి చూస్తాడు, కానీ అందరూ చూసే విధంగా కాకుండా ఒక భిన్నమైన కోణంలో దాన్ని ప్రదర్శిస్తాడు. సూటిగా చెప్పే మాట కంటే, వంకరగా లేదా వ్యంగ్యంగా చెప్పే మాట కవిత్వంలో ఎక్కువ గాఢతను కలిగి ఉంటుంది. కుంతకుడు చెప్పినట్లు "వక్రోక్తిః కావ్య జీవితం". వచన కవితా శిల్ప నిర్వహణలో కవికి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనే మూడు శక్తులు ఆయుధాలుగా పనిచేస్తాయి. ప్రాచీన ఆలంకారికులు వీటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు. ప్రతిభ అనేది కవికి సహజంగా ఉండే సృజనాత్మక దృష్టి. వ్యుత్పత్తి అంటే లోకజ్ఞానం, అధ్యయనం ద్వారా లభించే పాండిత్యం. అభ్యాసం అంటే నిరంతర సాధన. ఒక అద్భుతమైన కవిత ఒక్క రోజులో పుట్టదు. అనేకమార్లు రాసి, సరిదిద్దుకుని, అనవసరమైన భాగాలను తొలగించి మెరుగులు దిద్దడం ద్వారానే శిల్పం రాణిస్తుంది. భాష అనేది కవిత్వానికి ప్రాథమిక పనిముట్టు. పదజాలం మీద పట్టు లేని కవి శిల్పాన్ని నిర్మించలేడు. శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్ "కవిత్వం అంటే ఉత్తమ పదాలను ఉత్తమ క్రమంలో అమర్చడం" అని నిర్వచించారు (గ్రాశీవ్‌తీఎ్‌ త్రవ ఎవర్‌ షశీతీఎం ఱఅ్‌ త్రవ ఎవర్‌ శీతీఎవతీ). తెలుగు భాషలో నుడికారాలు, జాతీయాలు, పలుకుబడులు వచన కవితకు ఒక గొప్ప బలాన్నిస్తాయి. మట్టి వాసన కలిగిన పదాలను, సామాన్యుల వాడుకలో ఉన్న విలక్షణమైన ప్రయోగాలను కవిత్వంలోకి ఆహ్వానించాలి. పదాల మధ్య ఉండే ఖాళీలు కూడా కవితా శిల్పంలో భాగమే. ఆ ఖాళీలే పాఠకుడికి ఆలోచించే సమయాన్ని ఇస్తాయి. అందుకే వచన కవితలో నిశ్శబ్ద శిల్పం కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలంకారాలు, ప్రతీకలు, పదచిత్రాలు వచన కవితా సౌధానికి సౌందర్య హేతువులు. ప్రాచీన కాలంలో ఉపమాలంకారం ప్రధానంగా ఉండేది, కానీ ఆధునిక కవిత్వంలో ప్రతీకల (Symbols) వాడకం పెరిగింది. ఇలియట్ వంటి కవులు ప్రతీకవాదానికి పెద్దపీట వేశారు. ఒక మూర్తమైన వస్తువు ద్వారా అమూర్తమైన భావనను వ్యక్తీకరించడమే ప్రతీక. ఇది కవితకు లోతును పెంచుతుంది. అలాగే పదచిత్రాలు (Imagery) కవిత్వానికి దృశ్యరూపాన్ని ఇస్తాయి. కేవలం రంగులు, రుచుల వర్ణనలే కాకుండా, మానసిక స్థితిగతులను ప్రతిబింబించే పదచిత్రాలను సృష్టిం చడం గొప్ప శిల్పం. నాటకీయత అనేది వచన కవితకు ప్రాణం పోస్తుంది. తిక్కన "ఉభయ కావ్య ప్రౌఢి" గురించి చెప్తూ నాటకీయత ప్రాధాన్యతను నాడే గుర్తించారు. ఆధునిక కవిత్వంలో సంభాషణా శైలిని ఉపయోగించడం, ఒక సమస్యను ఉద్రిక్తతతో కూడిన ముగింపు వైపు తీసుకెళ్లడం వంటివి నాటకీయ శిల్పంలో భాగాలు. ఇది పాఠకుడిని కవితలో లీనం చేయడమే గాక, కవితా వస్తువు పట్ల అతనికి ఒక స్పష్టమైన అవగాహనను కలిగిస్తుంది. తెలుగు వచన కవితా ప్రయాణంలో శిల్పం అనేక మార్పులకు లోనైంది. అభ్యుదయ కవిత్వంలో శ్రీశ్రీ శబ్ద వైవిధ్యం, నాద సౌందర్యంతో కూడిన శిల్పాన్ని ప్రవేశపెట్టారు. "మరో ప్రపంచం మరో ప్రపంచం" అన్న పిలుపులో ఒక ఉత్సాహం, ఒక లయ ఉంది. దిగంబర కవిత్వంలో భాష పచ్చిగా, ఆవేశపూరితంగా ఉండి ఒక కొత్త శిల్పాన్ని ఆవిష్కరించింది. విప్లవ కవిత్వం ప్రజల భాషను, జానపద లయలను స్వీకరించి శిల్పాన్ని విస్తృతం చేసింది. స్త్రీవాద, దళిత కవిత్వాల్లో అనుభవం నుండి పుట్టిన సత్యం ఒక శక్తివంతమైన శిల్పంగా రూపాంతరం చెందింది. వీరి కవిత్వంలో భాష కేవలం వ్యక్తీకరణ సాధనం కాదు, అది ఒక పోరాట పటిమను సంతరించుకుంది. జానపదుల పాటల్లో ఉండే లయ, ఎత్తుగడలు, ముగింపులు ఆధునిక కవులకు గొప్ప పాఠాలు నేర్పాయి.

# ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:** ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కే. సక్కుబాయమ్మ గ్రామ సర్వే నెంబర్ 257/ఏఏ లో ఉన్న 5 ఎకరాల 26 గంటలకు జారీ చేసిన నాలా అనుమతిని రద్దుచేసి ఈ పాస్ పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామ పాలకవర్గ సభ్యులు తమ గ్రామంలో రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న అంబేద్కర్ విగ్రహం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలంలో సురక్షితంగా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీవో ఖమ్మం రూరల్ మండలానికి తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పి.డి.ఎస్.యూ. ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు



పరుపులు, బెడ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సీహెచ్. రామ్మూర్తి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:** మధిర లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమం భవిష్యత్ లో దిగ్విజయంగా ముందుకు సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను, కూరగాయలాంజ్ శు ద్ధిచేసే మెషీనరీని, ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లి, ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు.




అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లిలు, ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు, చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా.. ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి**

**-రూ.61.50 లక్షల సుడా నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లో రూ. 61.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి వర్యులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఖమ్మం నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తోందని అన్నారు. ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



చేయడానికి పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమ వుతుందని మంత్రి పేర్కొన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

**-ఎల్ నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్**

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:** నంగునూరు రైతు వేదికలో సోమవారం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ సాగుప్రణాళి కరూపొందించుకోవాలని కోరారు. ఇలా చేస్తే నష్టాలను తగ్గించుకోవచ్చని చెప్పారు. విత్తనాల ఎంపికలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షపాతం తగ్గితే పంటలపై



పడే ప్రభావాన్ని వివరించారు. రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల రైతులు, విత్తన డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. విత్తన మేళా ఈ నెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-లేకపోతే పెన్ డౌన్ సిద్ధమవుతాం**

**-కలెక్టరేట్ ధర్నాలో లక్ష్మీనారాయణ హెచ్చరిక**

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన 18 వేల వేతన హామీని ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్,ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. ప్రమాద బీమా 10 లక్షలు, టాప్స్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు,పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ ఈ రాష్ట్రంలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు పెంపు కోసం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు. సేర్ప్ సీఈఓ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పి.సులోచన లు మాట్లాడుతూ వివో ఎల సమస్యలన్నీ పరిష్కరించకపోతే పెన్ డౌన్ కు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు కె రేణుక, బి సురేష్, కే చంద్రకళ,వై పాపయ్య ,వల్లెపు రాజేశ్వరి,జటావత్ సరోజ,బుర్రి రేణుక, శేఖర్ పద్మ ,ఆర్ బి నాయక్ ధనలక్ష్మి ,కే సువర్ణ, సుజాత, సంతోష రజిత సైదులు,సైదమ్మ, లక్ష్మి, అంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా ?చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ షీ టీం ఎస్సై ఎం.డి. ఘౌస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఈవ్‌టీజింగ్ మరియు మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహాలు చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని చెప్పారు. మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు పిలుపునిచ్చారు. నల్గొండ జాగృతి కళాబృందం సభ్యులు పాటలు, నాటికల ద్వారా సైబర్ నేరాలు, బాలల రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ?మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దకాపర్తిలో 30 ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

**-సీఎస్ఆర్ నిధుల నుంచి లక్షలు మంజూరు చేసిన దశమి ల్యాబ్స్**

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో ముప్పై ఏళ్లుగా వేధిస్తున్న ప్రమాదకర విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామం మధ్య గుండా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ స్తంభాల వల్ల వర్ష కాలంలో తరచూ షార్ట్ సర్క్యూట్లకు గురై ప్రమాదాలు జరుగుతున్న దృశ్యాన్ని నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం దృష్టికి గ్రామ ప్రజలు తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే వేముల వీరేశం వెంటనే స్పందించి దశమి ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంతో మాట్లాడారు. కంపెనీ ప్రతినిధులు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి ?8 లక్షల వ్యయంతో విద్యుత్ లైన్లను గ్రామం వెలుపలికి మార్చేందుకు ముందుకు వచ్చారు. ?30 ఏళ్ల సమస్యను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా పరిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం మరియు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేసిన దశమి ల్యాబ్స్ యాజమాన్యానికి పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం గ్రామ ప్రజల మరియు పాలకవర్గ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, జల ప్రశాంత్, తెలుసూరి నరసింహ, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, దశమి ల్యాబ్స్ హెచ్ఆర్ సురేష్, శ్రీకాకుళం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి బ్రదర్స్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**అక్షర కలం, చౌటుప్పల్**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోమటిరెడ్డి బ్రదర్స్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య డిమాండ్ చేశారు.సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లక్కారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్ మాట్లాడుతూఅన్ని కులాల ఓట్లతో 50 వేల మెజార్టీతో గెలిచిన మందుల సామెల్ దళితుల కార్డుతో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో కొత్త పంచాయతీ తీసుకువస్తున్నాడని అందుకు తుంగతుర్తిలోని 66 వేల దళితుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గతంలో రాజగోపాల్ రెడ్డి దయవల్లే టికెట్ వచ్చిందని చెప్పిన సామెల్ ఈరోజు ఎవరి దయా వల్ల టికెట్ రాలేదని చెప్పడం విడ్డూరమని అన్నారు.ఎమ్మెల్యే తప్పును కప్పిపుచ్చుకోవడం వల్ల కులం ప్రస్తావన తీసుకొస్తున్నాడని అన్నారు.నియోజకవర్గంలో నిన్ను గెలిపించిన ఏ ఒక్క దళితునికి నువ్వు పదవులు ఇచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని అభివృద్ధి చేయకుండా నీ అభివృద్ధి కోసమే పాలన కొనసాగి స్తున్నావని విమర్శిం చారు.తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు అన్యాయం జరగవద్దని అన్న రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలలో తప్పేముందో చెప్పాలని అన్నారు.మంత్రి వెంకట్ రెడ్డి నియోజ కవర్గంలోని కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తే నీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.ఎస్సీ సెల్ ఉపాధ్యక్షునిగా నీ పెద్ద కొడుకు కి ఇచ్చినావు,రెండో కొడుకుకు కాంట్రా క్టులు కట్టబెడుతున్నావు,నీ కొడుకులు నియోజకవర్గం లోని ఏ కార్యకర్తను,నాయకుడిని ఆదుకున్నారో చెప్పాలని అన్నారు.20 సంవత్సరాలుగా కాంగ్రెస్లో నిక్కాస్ అయిన కార్యకర్తగా పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా,కాసుల కక్కుర్తి కోసం మండల అధ్యక్ష పదవులు అమ్ముకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు,సర్పంచులు,ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లిలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

**అక్షరకలం నాంపల్లి**

సమాజంలో మాదకద్రవ్యాల మహమ్మారిని ఉపేక్షించేది లేదని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా నాంపల్లి మండల వ్యాప్తంగా ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శరత్ పవార్ ఆదేశాల మేరకు, తమ సిబ్బందితో కలిసి నాంపల్లి మండల పరిధిలో సోదాలు నిర్వహించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి మండలంలోని పలు కిరాణా షాపులు, పాన్ షాపులు, జనం ఎక్కువగా ఉండే రద్దీ ప్రదేశాలలో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగాయి. ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ.. యథేచ్ఛగా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మండలంలో ఎక్కడైనా అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



# ప్రభుత్వ పథకం పేరుతో బురిడీ

**-బీబీనగర్‌లో కిలేడీల అరెస్ట్**

**-3 తులాల బంగారం స్వాధీనం**

**అక్షరకలం బిబినగర్**



ఉచిత బియ్యం పథకం పేరుతో వృద్ధ దంపతులను మోసగించి, మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించిన ఇద్దరు నిందితులను బీబీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాలు, డీఎస్పీ బి. రవీందర్ పర్యవేక్షణలో పోలీసులు ఈ కేసును ఛేదించారు. జూలై 12న బీబీనగర్‌కు చెందిన కుక్కడువు అందాలు (65), ఆమె భర్త వద్దకు బైక్‌పై వచ్చిన ఇద్దరు అపరిచితులు తమను ప్రభుత్వ ప్రతినిధులుగా పరిచయం చేసుకున్నారు. ఉచిత బియ్యం పథకం ఫోటో కోసం మెడలోని బంగారు గొలుసు తీయాలని నమ్మించారు. ఆమె గొలుసు తీసి భర్తకు ఇస్తుండగా, వారిని నెట్టివేసి ఆ 3 తులాల మంగళసూత్రంతో పరారయ్యారు. విశ్వసనీయ సమాచారంతో జూలై 26న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయినవారిలో ఏపీలోని సత్యసాయి జిల్లాకు చెందిన సింహాద్రి గంగాధరప్ప (22), కర్ణాటకకు చెందిన జంగాల శివరాజ్ (38) ఉన్నారు.వారి నుండి 30 గ్రాముల (3 తులాలు) బంగారు మంగళసూత్రం, పల్సర్ ఎన్ఎస్--200 బైక్, ఐఫోన్. ?నిందితులపై గతంలో ఏపీలోని లేపాక్షి, పెనుకొండ, గోరంట్లలో కూడా ఆస్తి నేరాల కేసులు ఉన్నట్లు పోలీసు లు తెలిపారు. వీరు ప్రధానంగా వృద్ధులనే లక్ష్యంగా చేసుకుని పథకాలు, కేవైసీ పేర్లతో మోసాలకు పాల్పడుతుంటారు. ?ఈ కేసును ఛేదించిన బీబీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ ఎన్. రమేష్, హెచ్‌సీ అంజయ్య, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, జనార్ధన్, భువనగిరి టౌన్ సిబ్బంది కొండారెడ్డి, రమేష్‌లను అధికారులు అభినందించారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఇంటికి వచ్చే అపరిచితులను నమ్మవద్దని, బంగారం వంటి విలువైన వస్తువులను ఎవరికీ ఇవ్వొద్దని పోలీసులు స్పష్టం చేశారు. అనుమానం వస్తే వెంటనే డయల్-100కు ఫోన్ చేయాలని సూచించారు.

# సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ**

**అక్షరకలం నల్గొండ**



మత దుహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం నాయకులంతా నిరంతరం శ్రమించాలని ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ఇన్చార్జి కోళ్ల శివ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల అత్యవసర జిల్లా సమావేశం కోళ్ల శివ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర పోరాటం, జాతి ఐక్యత, నిలకడైన సంకల్పబలంతోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని, దీనిద్వారా రిజర్వేషన్ల ఫలాలు అన్ని కులాలకు దక్కుతాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమానత్వం కోసం పోరాటాలు ఉధృతం చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలకు నూతన కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులను ఆదేశించారు. సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా, కలిసొచ్చే వర్గాలన్నింటినీ ఏకం చేస్తూ విముక్తి సైన్యంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు జానకి చౌదరి, బకరం శ్రీనివాస్ మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, మేడి శంకర్ మాదిగ, కొమిరె స్వామి మాదిగ, బొజ్జ దేవయ్య మాదిగ, పోలేని యాదయ్య మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, బొజ్జ చిన్న మాదిగ, ఎర్రసాని గోపాల్ మాదిగ, కురుపాటి కమలమ్మ మాదిగ, నల్లగంటి రమేష్ మాదిగ, జిల్లా తిరుమలేష్ మాదిగ, బరిగేల లింగయ్య మాదిగ, చింత శివశంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**-ప్రజావాణికి 119 దరఖాస్తులు**

**-ఆగస్టు 3లోగా ప్రగతి నివేదికలు సమర్పించాలని ఆదేశం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించడం ప్రతి శాఖాధికారి బాధ్యత అని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి లో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులందరూ సమయపాలన పాటిస్తూ విధులను నిర్వహించాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖల నెలవారీ ప్రగతి నివేదికలను (మంత్లీ ప్రోగ్రెస్ రిపోర్ట్) ఆగస్టు 3లోగా జిల్లా ప్రణాళిక అధికారి (సీపీఓ)కి సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి, చేయూత, ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి తదితర పథకాల అమలు పురోగతిపై నివేదికలను ఆగస్టు 3లోపు అందజేయాలని చెప్పారు.జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, భూ-భారతి చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ భూములను గుర్తించి పరిరక్షించే చర్యలు చేపట్టాలని తహశీల్దార్లను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, కమ్యూనిటీ హాళ్లు, జాతీయ రహదారులు, ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలను పరిశీలించి, సంబంధిత చట్టంలోని సెక్షన్ల ప్రకారం అవసరమైన గెజిట్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణిలో 119 దరఖాస్తులు రాగా, రెవిన్యూ డిపార్ట్మెంట్ కు77, ఇతర శాఖలకు 42 వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజాలవద్దనుండి విజ్ఞాపణలు స్వీకరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విత్తనాల పంపిణీ ప్రారంభం



**అక్షరకలం బిబి నగర్**

బీబీనగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా, సీడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని పిఏసీఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, మైలారం మహేష్, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ పద్మ, ఏఈఓలు ఉదయ్ కిరణ్ (బీబీనగర్ క్లస్టర్), అమూల్య (వెంకిర్యాల), నవిత (రాయరావుపేట) పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాల సేవలు, వినియోగంపై అవగాహన కల్పించారు.

# జిల్లా స్థాయి మహిళ త్రో బాల్‌లో ఉరుమడ్లకు ద్వితీయ స్థానం



**అక్షర కలం : చిట్యాల**

ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవంలో భాగంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ కళాశాలలో జిల్లా స్థాయి మహిళా త్రో బాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మహిళల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి, రెండవ బహుమతిని కైవసం చేసుకుంది. ?ఈ సందర్భంగా విజేతగా నిలిచిన క్రీడాకారులు హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి త్రోవాల్ పోటీలలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభతో ఉరుమడ్ల పేరును జిల్లా స్థాయిలో నిలబెడుతున్నందుకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తాయి అని. క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను కూడా సొంతం చేసుకోవచ్చు.అని అన్నారు. అంతేకాకుండా క్రీడాకారులకు సొంత ఖర్చులతో జెర్సీలను బహుకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' జిల్లా కోఆర్డినేటర్ పల్లవు బుద్ధుడు, వార్డు మెంబర్లు గంగాపురం రాము, వెలిమినేటి హరిప్రసాద్, మెడబోయిన స్వాతి శ్రీను, బోయ సుష్మిత, మహిళ క్రీడాకారులు మాధగోని నాగమణి, కోరబోయిన పుష్పలత, మర్రి కల్పన, సాగర్ల వైష్ణవి, ఈర్ల నవ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాఘవాపురం చెరువు తూము, కట్ట మరమ్మతులు చేపట్టాలి

**-అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం**

**అక్షరకలం, బీబీనగర్**



యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని చెరువు తూము పూర్తిగా దెబ్బతినడంతో పాటు చెరువు కట్ట బలహీనంగా మారిందని, వీటి మరమ్మతు పనులను అత్యవసరంగా చేపట్టాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తూము, కట్ట మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి, రాబోయే పంట కాలానికి రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలువేరి కవితా మహేష్, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖరరెడ్డి, తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, జక్కి నగేష్, రక్తం పూర్ణిమా కుమార్, పొట్ట మంగమ్మ నరేందర్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు

**-మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్. జూలై 27. అక్షర కలం :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన యూనిఫాంలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందించడంతోపాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న వివేకానంద మహిళా కమిటీ హాల్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న పాఠశాల యూనిఫాంల తయారీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫాంల తయారీకి ఉపయోగిస్తున్న వస్త్రం, ఇతర సామగ్రి నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులకు అందించే యూనిఫాంల విషయంలో నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా యూనిఫాంలను సిద్ధం చేసి, పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 11,800 మంది విద్యార్థులకు.. మెప్మా ఆధ్వర్యంలో నగరంలోని మహిళా సంఘాల సభ్యులతో 15 రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, 91 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 11,800 మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున యూనిఫాంలను తయారు చేసి అందించనున్నట్లు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల డ్రెస్ కొలతలను కూడా మహిళా సంఘాల సభ్యులే స్వయంగా సేకరిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు సరైన కొలతలతో నాణ్యమైన యూనిఫాంలు అందేలా చూడాలని సూచించారు. మహిళలకు నాలుగు నెలలపాటు ఉపాధి యూనిఫాంల తయారీ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు నాలుగు నెలలపాటు కొనసాగే ఈ పనులతో ఒక్కొక్కరికి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం సుమారు 250 మంది టైలర్లు తమకు అనుకూలమైన సమయాల్లో యూనిఫాంలు కుడుతున్నారని, ఒక్కో యూనిఫాం కుట్టినందుకు రూ.75 చొప్పున పారితోషికం అందుతున్నట్లు వివరించారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు



కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను నిర్ణీత సమయంలో అందించేందుకు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి.వెంకటేష్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు శేఖర్, రమేష్‌రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం.. ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక పరికరాలు

**-రూ.15 లక్షల ముడా నిధులతో అధునాతన శస్త్ర చికిత్స పరికరాల సమకూర్పు**

**-ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడమే లక్ష్యం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డ**

**మహబూబ్‌నగర్. జులై 27.అక్షర కలం :**





ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు ముడా నిధులు రూ.15 లక్షలు వెచ్చించి సమకూర్చిన అధునాతన శస్త్ర చికిత్స పరికరాలను ఎమ్మెల్యే ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని రకాల అత్యవసర, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య పరికరాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యాధునిక శస్త్ర చికిత్స పరికరాలు అందుబాటులోకి రావడంతో రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు వీలవుతుందని చెప్పారు. ముఖ్యంగా అత్యవసర శస్త్ర చికిత్సలను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందేలా సదుపాయాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. వైద్య రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ఆసుపత్రిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పరికరాల అందుబాటుతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స సేవలు మరింత మెరుగుపడతాయని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ సదుపాయాలను ప్రజల ఆరోగ్య ప్రయోజనాలకు పూర్తిస్థాయిలో వినియోగిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునిక పరికరాలు సమకూర్చడంపై వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, కార్పొరేటర్లు సల్మాన్, షబ్బీర్ అహ్మద్, రమేష్‌రెడ్డి, ఫక్ర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో మాతృ మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ డా. కిరణ్ మయి

**అక్షర కలం :రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా ఐడీఓసీ, కొంగర కలాన్‌లో అదనపు జిల్లా కలెక్టర్ డా. కిరణ్ మయి అధ్యక్షతన జిల్లాలో నమోదైన మాతృ మరణాల (మీఫ్వతీఋశ్రీ ణవమ్ష్టం) పై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (ణవీడ్నూ) డా. స్వర్ణ కుమారి, జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు (ణవజూబ్ఎ ణవీనూం), సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మాతృ మరణాలు సంభవించిన ప్రాంతాల ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. కిరణ్ మయి మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మాతృ మరణాన్ని అత్యంత బాధ్యతతో పరిశీలించి, వాటికి దారితీసిన కారణాలను లోతుగా విశ్లేషించాలని సూచించారు. గర్భిణులకు గర్భధారణ ప్రారంభం నుంచే నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, అధిక ప్రమాద గర్భిణులను (ఎఅస్త్రష్ట =అంఎ ౯తీవస్త్రఋఅఝవం) ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో మరియు ప్రసవానంతర కాలంలో అవసరమైన వైద్య సేవలు ఎటువంటి లోపం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే విధంగా సమర్థవంతమైన రిఫరల్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. డీఎంహెచ్‌ఓ డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ, జిల్లాలో మాతృ మరణాల నివారణకు ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. ప్రతి మాతృ మరణంపై జిల్లా స్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గర్భిణుల క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత నివారణ, సంస్థాగత ప్రసవాల ప్రోత్సాహం, అధిక ప్రమాద గర్భిణుల నిరంతర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రతి మాతృ



మరణానికి సంబంధించిన కేసులను విడివిడిగా సమీక్షించి, వైద్యాధికారులు మరియు సంబంధిత ఆరోగ్య సిబ్బంది నుంచి వివరాలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీలేరు గ్రామంలో జలశ్రీ కార్యక్రమం:

**-నీటి సంరక్షణపై గ్రామసభ :**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 27) అక్షర కలం :**



నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని తీలేరు గ్రామంలో, సోమవారం రోజు గ్రామ సర్పంచ్ మురారి, ఉపసర్పంచ్ అశోక్, గ్రామ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో జలశ్రీ కార్యక్రమాన్ని గ్రామసభ ద్వారా ప్రారంభించి, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా జలసిరి/జలశ్రీ తరహా నీటి సంరక్షణ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో ఇంటికో ఇంకుడు గుంత, ఊరుకో ఊటకుంట, పంటకు పంటకుంట నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా ఇంకుడు గుంతలు తవ్వించడం, గ్రామంలో అవసరమైన చోట ఊటకుంటలు ఏర్పాటు చేయడం, సాగు భూములకు పంటకుంటలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది భూగర్భ జలాలను పెంచడంతో పాటు గ్రామంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని అధికారులు భావిస్తున్నారు. జలశ్రీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు చెబుతున్నారు. గ్రామస్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి పనులను ముందుకు తీసుకెళ్తే నీటి సంరక్షణ ఉద్యమం మరింత బలపడుతుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి .

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి:

**-జిల్లాలో కొనసాగుతున్న కార్యక్రమాల ను పర్యవేక్షించాలి.:**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై,27) అక్షర కలం :**

నారాయణపేట జిల్లాలో వివిధ శాఖలలో కొనసాగుతున్న కార్యక్రమాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ లో భాగంగా పూరించిన ఎన్యూమరేషన్ పత్రాల రేషనైలేజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాబోయే రెండు రోజుల పాటు తహసీల్దార్లు ఈ పనిపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు. ప్రతి సూపర్‌వైజర్ క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. గ్రామాలలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై పంచాయతీ వారీగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. రోజూ వారి పురోగతిపై నివేదిక సమర్పించాలని వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీవోలకు సూచించారు.

ఎల్ నినో ప్రభావం అధికంగా ఉండే ఆస్కారం ఉందని ఆమె తెలిపారు. జిల్లా కు 1,144 ఫామ్ ఫౌండ్ లక్ష్యం విధించారని, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం రెండు ఫామ్ ఫౌండ్ గ్రౌండ్ చేయాలని సూచించారు. అవసరమైతే వెంటనే పరిపాలనా అనుమతులు (శాంక్షన్) మంజూరు చేయాలని ఆదేశించారు. వీ బీ జీ రామ్ జీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రస్తుతం డెంగ్యూ ప్రభావం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా దోమల వ్యాప్తికి ఎక్కువ అవకాశం ఉన్నందున నివారణ చర్యలు చేపట్టాలన్నారు. "మన ఇల్లు -- మన ఆరోగ్యం" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆ కార్యక్రమ ఫోటోలను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కి పంపించాలని సూచించారు. దోమల లార్వా



నిర్మూలన చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఫీవర్ సర్వే పై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. ప్రస్తుత సీజన్ అత్యంత కీలకమైనందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా వచ్చిన అన్ని ఫిర్యాదులను సంబంధిత అధికారులు వచ్చే వారం లోపు పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. ఈ సమావేశంలో డీ ఆర్ వో రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ/ డీ పీ వో వెంకట్ రాములు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి:

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 27) అక్షర కలం:**

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత:

**-మరికల్ ఎస్సై విక్రమ్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై,27) అక్షర కలం:**

మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణాపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకున్నట్లు మరికల్ ఎస్సై విక్రమ్ తెలిపారు.దమాగనూరు నుండి మరికల్ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను మరికల్ శివారులో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో టిప్పర్లకు సంబంధించి నిందితులు: 1. బాంబే మహేష్, తండ్రి హనుమంతు, నివాసం: వర్కూర్, మక్తల్ మండలం. 2. గొల్ల మొగులప్ప, తండ్రి రాములు, నివాసం: మక్తల్ మండలం. 3. లక్షపాల శంకర్, తండ్రి కురుమన్న, నివాసం: పాలమర్రి సీసీ కుంట. వీరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినా లేదా అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

# బీజేపీ ఎస్ ఐ ఆర్ కమిటీ నేతల మరికల్ పర్యటన;

**-గ్రామస్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరణ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై,27) అక్షర కలం:**

నారాయణపేట్: బీజేపీ ఎస్ ఐ ఆర్ కమిటీ సభ్యుడు నాగురావ్ నామాజి రెండు రోజుల పర్యటనలో భాగంగా మరికల్ మండలానికి వచ్చి స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. వారు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ గురించి గ్రామస్తుల అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.ఎలిగండ్ల గ్రామంలోని బూత్‌లు (సంఖ్య 235, 236)లో స్థానికులు, బూత్ నాయకులతో చర్చలు జరిగాయి. గ్రామ సర్పంచ్ అశ్విని నరేష్ గౌడ్ ఆతిథ్యంగా సమావేశానికి వేదికగా తమ ఇల్లు అందించారు. జిల్లా నాయకులు వడ్డే శ్రీరామ్, కుమ్మరి పాండు, కొంకలి సతీష్ ,గవ్వలి బాలరాజు, నరసింహ, చారి, హనుమంతు, తదితరులు కార్యక్రమంలో హాజరయ్యారు. సభలో ఎ ఎస్ ఆర్ ప్రక్రియ గురించి



వివరణలు ఇవ్వబడినప్పటి వరకు స్థానికుల ప్రశ్నలు, సూచనలు తీసుకోబడినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమం పూర్తైన తర్వాత ఆతిథ్యంగా భోజనం చేశారు

అక్షరకలం తెలుగు దినపత్రిక నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పరామర్శించిన నాయకులు



**అక్షరకాలం, బిబినగర్**

ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయ పడిన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదిమెట్ల బాలరాజు యాదవ్ గారిని పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆయనను పరామర్శించిన వారిలో కొండమడుగు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, పార్టీ నాయకులు కడెం శ్రీకాంత్, బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండీ. మున్నా తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు బాలరాజు యాదవ్ గారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వర్షాల కోసం బొడ్రాయికి ప్రత్యేక పూజలు





**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, మహిళలు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి కడవలతో నీరు తీసుకొచ్చి బొడ్రాయిపై పోశారు పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి దేవస్థానం ఆవరణ లో వరుణ యాగం



**వలిగొండ అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్సగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సోమవారం రోజున కార్యనిర్వాన అధికారి కె వెంకటయ్య ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించి వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు దేవస్థానం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి(136)ఫిర్యాదులు

**అక్షర కలం: రంగారెడ్డి**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--54, ఇతర శాఖలు -82 , మొత్తం 136 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి , కిరణ్మయి జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక

# ఖమ్మం నగరాభివృద్ధికి మంత్రి "తుమ్మల" కృషి

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పథకాలపై ప్రత్యేక దృష్టి**
**-ఖమ్మం దాహార్తి తీర్చేందుకు రూ.200 కోట్లు**
**-వరద గండం నుంచి విముక్తికి రూ.250 కోట్లు**
**-రెండు కీలక పథకాలపై మంత్రి తుమ్మల క్షేత్రస్థాయి సమీక్ష**





**అక్షర కలం /ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

నగరంలో అమృత్ 2.0 పథకం కింద రూ.100 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

### -9 కి.మీ మేర 475 మ్యాన్ హోల్స్ - 7 డివిజన్లకు అనుసంధానం..

ఖమ్మం నగరపాలక సంస్థ (కేఎంసీ) పరిధిలోని 1.80 లక్షల ఇళ్లకు వరద ముప్పు తప్పించేందుకు రూ.87 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అధికారులు వేగవంతం చేశారు. ఖానాపురం నుంచి ధాంసలాపురం చెరువు వరకు 9 కిలోమీటర్ల మేర 475 మ్యాన్ హోల్స్‌తో 7 డివిజన్లను కలుపుతూ నిర్మాణం సాగుతోంది. అయితే పుట్టకోట వద్ద 9.5 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కేంద్రం ఆలస్యంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల్లో పనులు పూర్తిచేసి యూడీజీని ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

### -వరద ముంపు, చెరువుల కాలుష్యానికి చెక్..

ఖమ్మం నగరాన్ని వరద గండం నుంచి కాపాడటంతోపాటు, చెరువులు మురుగునీటితో కలుషితం కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖానాపురం చెరువు నుంచి ధాంసలాపురం చెరువు వరకు మున్సిపల్ డ్రెయిన్ల ద్వారా వచ్చే మురుగునీరు వరద కాలువల్లో కలిసి చెరువులను కలుషితం చేస్తుండటంతో ధాంసలాపురం చెరువులో చేపలు మృత్యువాత పడుతున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారంగా అన్ని డ్రెయిన్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో అనుసంధానించి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలిస్తామని చెప్పారు. శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగించుకోగా, మిగిలిన నీరు మాత్రమే చెరువుల్లోకి చేరుతుందని వివరించారు. గత సంవత్సరాల్లో ఖానాపురం చెరువు అలుగు వరద పోటెత్తడంతో పలు డివిజన్లు ముంపునకు గురయ్యాయని గుర్తుచేసిన మంత్రి, వర్షపు నీటిని తరలించేందుకు రూ.250 కోట్లతో వరద కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు. వాకర్స్ ఆరోగ్యం, ఆహ్లాదం కోసం రెండు లకారం చెరువుల మధ్య నాలా సుందరీకరణ పనులను త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు.

### -తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం...

ఖమ్మం నగరవాసులకు తాగునీటి కష్టాలు లేకుండా చూసేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. కృష్ణా నది నీరు అందని పక్షంలో గోదావరి జలాలను నాగార్జునసాగర్ కెనాల్‌కు మళ్లించి సమస్యను పరిష్కరిస్తామని, ఇప్పటికే గోదావరి జలాలను మున్నేరు వరకు తరలించినట్లు తెలిపారు.

### -రూ.200 కోట్లతో యూఐడీఎఫ్ పథకం - నిధుల..

ఖమ్మం నగరంలో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ.200 కోట్లతో యూఐడీఎఫ్ పథకం కింద తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని మంత్రి తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న పనుల వివరాలు ఆయన ఏకరువు పెట్టారు: 25 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల తాగునీటి శుద్ధి ప్లాంటు
24 కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం 100 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు 23,000 కొత్త నల్లా కనెక్షన్లు నగరంలోని 4 జోన్లలో 24 గంటలూ తాగునీటి సరఫరా పూర్తి ఆటోమేషన్ విధానంలో రక్షిత తాగునీటి పంపిణీ ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం నగర ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా తీరనుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

### -సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు...

ఖమ్మం నగరాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాగునీటి పథకం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయడంలో సీఎం చూపిన చొరవను మంత్రి కొనియాడారు. నగర ప్రజల దాహార్తి తీర్చడంతోపాటు, వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, పబ్లిక్ హెల్త్ డీఈ నవీన్‌కుమార్, ఏఈలు నవ్యజ్యోతి, దివ్య సహా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం,భద్రాచలంమండలాల బి ఎల్ ఎ అత్యవసర సమావేశం.



**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలోచర్ల,దుమ్ముగూడెం,భద్రాచలం మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఎ ల అత్యవసర సమావేశంనిర్వహించారు. ఈసమావేశానికిముఖ్యఅతిథులుగాభద్రాచలంఎవెమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుశ్రీమతితోట.దేవిప్రసన్నహాజరయ్యారు. ఈసందర్భంగాఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,మాట్లాడుతూ,ఆగస్టు 3వ తేదీ వరకు కేవలం ఎనిమిది రోజుల సమయం మాత్రమేమిగిలి ఉందని,ప్రతి బి ఎల్ ఎ ఒకసైనికుడిలాబాధ్యతతో పనిచేస్తూపార్టీని మరింతబలోపేతం చేయాలనిపిలుపునిచ్చారు. బూత్.స్థాయి లోపార్టీకార్యకలాపాల నువేగవంతంచేసి, ప్రతికార్యకర్తసమన్వ యంతోప నిచేయాలని సూచించారు. ఈసమావేశంలోభద్రాచలం, దుమ్ముగూడెం,చర్ల మండలా లకుచెందిన బి ఎల్ ఎలు,జిల్లాపార్టీనా యకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులుత దితరులుపాల్గొన్నారు.

## ఏకన గూడెండైవర్షన్. బ్రిడ్జిని పరిశీలించిన.

**-ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,**



**అక్షర కలం / భద్రాచలం**

వెంకటాపురంమండలంఏకనగూడెం గ్రామం సమీపంలోనిర్మించినడైవర్షన్ బ్రిడ్జి పనులు పూర్తికావడంతో స్థానిక ఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,ఈరోజు బ్రిడ్జిని సందర్శించిపరిశీలించారు. ఈసందర్భ ంగానిర్మాణ పనులనాణ్యత, ప్రజలకురాకపోకలసౌకర్యం,వర్షాకాలంలోఎలాంటిఇబ్బందులుతలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపైసంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రజలకు సురక్షితమైన రవాణాసౌక ర్యంకల్పించ డమేప్రభుత్వ లక్ష్యమనిపేర్కొం టూ,అవసరమైనమిగతాపనులనుకూడాత్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ప్రజలు డైవర్షన్ బ్రిడ్జి పూర్తికావడంతో హర్షం వ్యక్తం చేస్తూ,ఈ ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆయన తెలిపారు

# పోలీసింగ్ వ్యవస్థలో హోంగార్డుల విధులు చాలా కీలకం

**-హోం గార్డులతో సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీస్ ముఖాముఖి సమావేశం**
**- క్రమశిక్షణ, విధుల పట్ల నిబద్ధతపై కీలక ఆదేశాలులి**

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోం గార్డులతో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీస్ ఈరోజు ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ హోం గార్డుల విధులను సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు: పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాలా కీలకమైనవని.. ప్రతీ ఒక్కరూ విధి నిర్వహణలో అత్యున్నత క్రమశిక్షణను పాటించాలని సీపీ స్పష్టం చేశారు. అప్పగించిన ప్రతి బాధ్యతను పూర్తి నిజాయితీ, నిబద్ధత మరియు అంకితభావంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. హోం గార్డుల సంక్షేమానికి పోలీస్ కమిషనరేట్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. వారి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని వెంటనే పరిష్కరిస్తామని సీపీతెలిపారు. ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్, ఐపీస్ మాట్లాడుతూ, పోలీసింగ్ వ్యవస్థలో హోం గార్డుల పాత్ర చాలా కీలకమైనది, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో మీ కృషి ప్రశంసనీయం. అదే స్ఫూర్తితో ప్రజా సేవే ధ్యేయంగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి ఏఆర్ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, తిరుపతి పాల్గొన్నారు.

# అపర శబరి పోకల దమ్మక్క సేవా యాత్రకు ఐటిడిఏ,పిఓ,బి.రాహుల్, కు ఆహ్వానము.

**-ఏఈఓ భవానీ.రామకృష్ణ,**

**అక్షర కలం / భద్రాచలం**

అపరశబరి పోకలదమ్మక్క సేవాయాత్రలో పాల్గొనడానికి శ్రీసీతా రామచంద్రస్వామి వారిదేవస్థానకార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు, ఆదేశాలమేరకుఏ ఈఓ,భవాని రామకృష్ణ, మరియుఅర్చ కస్వాములు సోమవారం నాడుపివో. చాంబర్లోమర్యాద పూర్వకంగాకలిసి, శ్రీసీతా రామచంద్ర స్వామిదేవస్థానంలో జరిగేపోకలదమ్మక్క సేవాయాత్రలో పాల్గొనాలని అధికారికంగా అర్చకస్వాము లుమంత్రోచ్ఛ రణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదా లతోపాటుఆహ్వానం పత్రికనుఅం దజేశారు. ఈసందర్భంగాఐ టీడీఏ,పీవో, మాట్లా డుతూ శ్రీసీతారామ చంద్రస్వావి ంఅనుగ్రహానికి పాత్రురాలు అయిన అభినవభక్త శబరి పోకల దమ్మక్క అని,ప్రత్యేకంగా పోకల దమ్మక్క యాత్రకు వివిధ గిరిజన గ్రామాల నుండి గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొంటున్నం దునసంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తులమనో భావాలనుగౌరవిస్తూఘనంగానిర్వహి ంచాలని దేవస్థాన అధికారులకు సూచనలుచేశారు. ముఖ్యంగాఆలయఆచారాలు,పూజా విధానాలు, ఉత్సవకార్యక్రమాలు పురాతనసంప్రదాయాల కుఅనుగుణంగా ఉండేలాచర్యలు తీసుకోవాలని తెలిపారు .అదేవిధంగా సేవయాత్రసమయంలో భక్తులకుఎలాంటి అసౌకర్యంకలగకుండా తగినఏర్పాట్లు చేయాలని,దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు,తాగునీరు,వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేఅవకాశం ఉన్నందున దేవస్థానం అధికారులు ప్రత్యేకజాగ్రత్తలు తీసుకోవాలనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ.భవాని. రామకృష్ణ, పర్యవేక్షకుడు శ్రీనివాసరెడ్డి, అర్చకస్వాములు విష్ణు,ఎస్ వి.మదనమోహన్ఆచారి, తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా గ్రామాలలో పనులు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 27 :**

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా గ్రామాలలో పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, జిల్లాలో లోటు వర్షపాతంతో వరి పంట పండించే పరిస్థితి కూడా లేనందున వెంటనే రెండు రోజులలో మండల ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజా ప్రతినిధులను, మండల స్థాయి అధికారులను ఆహ్వానించి ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని అన్నారు. వివిధ పద్ధతుల ద్వారా రైతులకు వర్షాలు పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మెట్ట పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. రైతులకు వరి పంట పండించడం అలవాటు అయిందని ఇతర మెట్ట పంటలు పండించడంపై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ భూమి ఖాళీగా ఉంచకుండా ప్రతి ఒక్క రైతు ఏదో ఒక మెట్ట పంట పండించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటల వలన కలిగే లాభాలను వివరించి ఆయిల్ ఫామ్ వైపు రైతులు దృష్టి సారించేలా వివరించాలని అన్నారు. జిల్లాలో ఉన్న నీటి వనరులు త్రాగునీటికి సరిపోతాయని, బెజ్జంకి, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలకు త్రాగునీరు సరఫరాకు ప్రత్యేక యాక్షన్ రూపొందించడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలేదని సమస్య రాకుండా ముందస్తుగా పర్యవేక్షించాలని అన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతున్నాయని, వర్షం నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను వృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విబిజీ రాం జీ, జలసిరి పథకాల ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందేలా గ్రామ గ్రామాన ఫామ్ పాండ్స్



ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వంద ఫామ్ పాండ్స్ నిర్మించాలని అన్నారు. వీటితోపాటు పెరుక్యులేషన్ పాండ్స్, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, కమ్యూనిటీ మరియు పర్సనల్ సోక్ ఫిట్స్, ప్రభుత్వ కార్యాలయాల భవనాలలో రూప్ టాప్ వాటర్ స్ట్రక్చర్స్ వంద శాతం ఏర్పాటు చేయాలని అన్నారు. భూగర్భ జలాల పెంపు కొరకు చేసే ఈ పనులు ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్తులో కూడా చాలా ఉపయోగపడతాయని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి మండలంలో భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై యు స్ ఫ్ ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో కలెక్టరేట్' ముట్టడి విజయవంతం

**-బాత్రూంల పక్కన కూర్చొని పాఠాలు వింటున్న కేసీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలి.**

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**

సిద్దిపేట జిల్లాలో ఉన్న వివిధ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు స్ ఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు ఛలో కలెక్టరేట్' ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనికి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ - యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికారులు చేయాల్సిన పనిని సక్రమంగా నిర్వహించకపోవడంతో రాష్ట్రంలో జిల్లాలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది దీనిపై పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈరోజు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ విద్యారంగ సమస్యలను పరిష్కర డిమాండ్లతో కలెక్టరేట్ ముట్టిడి నిర్వహించడం జరిగింది.

**-మా ప్రధాన డిమాండ్లు:**

1. కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూమ్ లోని ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనం నిర్మించాలి. 2. సిద్దిపేట జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 25% ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించాలి. 3. ప్రైవేట్ పాఠశాలల్లో, కాలేజీల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. 4. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 5. హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలి. 6. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ రెసిడెన్షియల్, కస్తూరిబా కె



జి బి వి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. 7. జిల్లాలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బిసి (దీజ), ఎస్సి (రాజ) కాలేజీ హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలి. 8. ఖాళీగా ఉన్న ఎంఈఓ మరియు టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 9. సంక్షేమ వసతి గృహాల్లో సరైన మెనూ పాటించని వార్డెన్ల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. పైన పేర్కొన్న డిమాండ్ల సాధనకై కచ్చితంగా భవిష్యత్తులో కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగేంతవరకు మేము కూడా పోరాడుతామని అన్నారు.

# ఎన్యుమరేషన్ ఫాంలు త్వరగా బీఎల్వోలకు అందించాలి

**-ఓటర్లకు ఫామ్ నింపి అందించడంలో కాంగ్రెస్ నాయకులు సహాయం చేయాలి**

**-ఎస్ఐఆర్ ముగిసే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలి**

**-సిద్ధిపేటలో ఎస్ఐఆర్ ను వంద శాతం త్వరగా పూర్తిచేయాలి**

**-సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**

ఓటర్లు ఎన్యుమరేషన్ ఫాంలు నింపి త్వరగా బీఎల్వోలకు అందించాలి అని సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని 9.10.11.12. వార్డులలో ఎస్ఐఆర్ తీరును సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పూర్తి కావడానికి మరి కొన్ని రోజులు మాత్రమే ఉంది అని అన్నారు. ఎస్ఐఆర్ పూర్తి అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగ ఉండాలి.అని అన్నారు. ఎస్ఐఆర్ ఫాంను నింపి ఓటర్లకు అంద చేయాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు. సిద్ధిపేట లో ఎన్యుమరేషన్ ఫాం తీసుకొని తిరిగి ఇవ్వని వారి ఇంటికి బీఎల్వోలతో కలిసి పార్టీ శ్రేణులు వెళ్లి వారికి అవగాహన కల్పించి ఎన్యుమరేషన్ ఫాం నింపి బీఎల్వోలకు అప్పగించేలా చొరవ తీసుకోవాలి అని అన్నారు.అర్హులైన ప్రతి



ఒకరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని తెలిసి తెలిసి ఓటు హక్కును కోల్పోవద్దు అని అన్నారు. ఓటు వజ్ర ఆయుధం లాంటిది అని మీరు వే ప్రతి ఓటు చాలా విలువైనది అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు సిద్ధిపేటలో ఎస్ఐఆర్ ను వంద శాతం త్వరగా పూర్తిచేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట మైనార్టీ జిల్లా అధ్యక్షులు రైసుద్దీన్, వహాబ్, దేశాట్టినరేష్ ,పవన్ ,ఇమ్రాన్ ,చంది శీను ,సలీం, విజయ డనిల్ దస్తగిరి,స్రవంతి,సంతోషి ,అరవింద్ ,ఆతిఫ్ తదిరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 న జైల్ బారో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి....

**-సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ.....**

**కొల్చారం, జూలై 27(అక్షర కలం):-**

పిలుపునిచ్చారు.సోమవారం జైలు బారో కార్మిక,కె, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల పిలుపులో భాగంగా కొల్చారం మండలం లో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ గ్రామ,గ్రామాన ,బస్తీలు , పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో విస్తృతంగా సభలు,,సమావేశాలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు. కార్పోరేట్ అనుకూల నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధరను తగ్గించి నిర్ణయించడం వల్ల గిట్టుబాటు ధర రావడం లేదు. కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. రుణవిమోచన చట్టం చేయాలని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేయడం లేదు. రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు, పంట రుణాల సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యం కల్పించాలి. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం-2005" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సం॥లో 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు రూ.308/-లు చెల్లిస్తున్నారు. దేశంలో మొత్తం వ్యయంలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రాలు భరించాలి. ఈ పథకానికి ఏటా 2.6 లక్షల కోట్లు పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది. మహాత్మాగాంధీ పేరు తొలగించి "వికసిత్ భారత్ గ్రామ్ జి" పేరు (విబిజి రామిజి) గా మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10 శాతం నుండి 40 శాతం నిధులను భరించాలని నిర్ణయించింది. సమైక్య పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి. పేదలకు అందుతున్న అంత్యోదయ ఆహార భద్రతపై వేటు వేయబోతుంది. అంత్యోదయ పథకం ద్వారా నిరుపేదలకు



ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం లేదా గోధుమలు ఇస్తున్నారు. ఇప్పుడు ఇచ్చే 35 కేజీల బియ్యాన్ని రద్దు చేసి ఒక్కొక్క మనిషికి 7 కేజీలు మాత్రమే ఇవ్వాలని ఆహార భద్రతా చట్టానికి సవరణలు తీసుకొస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5.67 లక్షల కుటుంబాలు 15.29 లక్షల లబ్దిదారులు ఉన్నారు. వీరిపై తీవ్ర ప్రభావం ఉంటుంది. అంత్యోదయ నవరణను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రతి కుటుంబానికి ప్రస్తుతం ఇస్తున్న 35 కిలోల బియ్యాన్ని యదాతథంగా కొనసాగించాలి.విద్యుత్ ఉత్పత్తి రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర జాబితాలో ఉన్నది. దాన్ని గత పార్లమెంట్ సమావేశాల్లో "2025 విద్యుత్ సవరణ బిల్లు"గా ఆమోదించడం జరిగింది. ఈ చట్ట ప్రకారం ఇక నుండి విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ బాధ్యతలు కేంద్రం చూస్తుంది. విద్యుత్ ఛార్జీలను కూడా కేంద్రమే "విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్" ద్వారా నిర్ణయిస్తుంది. స్మార్ట్ మీటర్లు పెట్టి టారిఫ్ ముందుగానే వసూలు చేస్తారు. ఉచిత విద్యుత్ రద్దు చేస్తారు. క్రాస్ సబ్సిడీ రద్దు చేయడం వల్ల వినియోగదారులందరు ఉత్పత్తి ఖర్చు చెల్లించాలి. విదేశాల నుండి విద్యుత్ను దిగుమతి చేసుకోవచ్చు, దీంతో రాష్ట్రాల హక్కులు పూర్తిగా హరించబడతాయి. సాంప్రదాయ విద్యుత్ (సోలార్) వినియోగం పేరుతో ఛార్జీలు పెంచుతారు. ప్రస్తుతం దేశంలో లక్ష కోట్లు విద్యుత్ బాకీలు ఉన్నాయి. ఇవి మరింత పెరుగుతాయి. ఉత్పత్తి, సరఫరా, పంపిణీ ప్రైవేట్ సంస్థలు హస్తగతం చేసుకొని లక్షల కోట్ల లాభాలు సంపాదిస్తాయి. అందుకని పార్లమెంట్ ఆమోదించిన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామనీ ఆమె అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కాముకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ కొత్త డిస్కామ్కి భారీగా పెట్టుబడి, మౌలిక సదుపాయాలు అవసరమౌతాయి. సిబ్బంది, నిర్వాహణ భారం పెరుగుతుంది. కానీ అందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు చెయ్యలేదు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ను సరఫరా చేస్తున్నారు. భవిష్యత్తో ప్రభుత్వ సబ్సిడీకి గ్యారంటీ లేదు. సకాలంలో ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయకుంటే ఈ డిస్కామ్ దీవాళా తీస్తున్నది. రైతులకు నాణ్యమైన కరెంటుకు గ్యారంటీ ఉండదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా విద్యుత్ను ప్రైవేటీకరించం, మోటర్లకు మీటర్ బిగించం అని చెబుతున్నప్పటికీ, ఈ సంక్షోభం నుండి బయట పడేందుకు భవిష్యత్తో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టడం లేదా చార్జీలు పెట్టడం (పెంచడం) వంటి నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉన్నది. ఈ ప్రక్రియ క్రమేపి విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మార్గం సుగమం చేస్తుంది. దీనిని నిలువరించేందుకు ప్రజలు ఆందోళనలోకి రావాలి. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 10న జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముజీద్,హన్మంతు, తుకారాం,గోబర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29 ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్..

**-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ సింధూ హాస్పిటల్ వారి సౌజన్యం తో ఏర్పాటు**

**-మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి**

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**



ముందస్తు వైద్య పరీక్షలతో క్యాన్సర్ ను ముందుగా గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బి ఆర్ ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. ఈనెల 29న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచికల నిలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ వారిచే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు బుధవారం రోజున విపంచి కలనిలంలో నిర్వహించ తలపెట్టిన హెల్త్ క్యాంపుకు సంబంధించిన ఏర్పాట్లను ఆసుపత్రి సిబ్బందితో కలిసి వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో 40 సంవత్సరాలు దాటిన మహిళలకు పాప్ స్మియర్ టెస్ట్,మామోగ్రామ్ టెస్ట్,రక్త పరీక్షలు, ఎక్రే వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు.ఈ అవకాశాన్ని సిద్దిపేట హౌసింగ్ బోర్డు ప్రజలతోపాటు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తిరుమలరెడ్డి, వినోద్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సింధు ఆసుపత్రి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## తరగతి కొత్తది యూనిఫామ్ పాతది

**-బడికి చేరని విద్యార్థుల బట్టలు**

**-కొత్త యూనిఫామ్ లు ఇవ్వక.. పాత యూనిఫామ్ లతోనె బడికి**

**-నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 40 రోజులు కావస్తున్న ఇంతవరకు విద్యార్తులకి కొత్త యూనిఫాంలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం**

**-ప్రభుత్వం పై మండిపడ్డ బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం నేతలు**



**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**

సిద్దిపేట జిల్లాలో 980 పాఠశాలల్లో 73 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపుగా 40 రోజులు కావస్తున్నా కానీ ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ ఇవ్వడం చాలా బాధాకరం విద్యార్థులు పాత యూనిఫామ్ డ్రెస్సులతోనే ప్రతి రోజు పాఠశాలకు రావడం చాలా ఇబ్బంది అవుతుందని వారు చెబుతున్నారన్నారు.. కొత్త తరగతి అయిన పాత యూనిఫామ్ వేసుకొనే వస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు తొందరగా ఇవ్వాలని బి ఆర్ స్ వి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బి ఆర్ వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ వి నాయకులు రెడ్డి యాదగిరి,కంకటి నవీన్ గౌడ్, కోడూరి శ్రీనివాస్,కుర్మ నరేష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి,కమల్ యాదవ్,వాటు చింటు,చెట్టుపల్లి భానుచందర్,అప్పాలా శేఖర్, గుర్రం సతీష్ రెడ్డి, శిబ్బుల సందీప్,గుండెల్లి నాగరాజు, ఇమ్రాన్,సాయి గౌడ్, అరవింద్, సాయి కిరణ్,రాజశేఖర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

**అక్షర కలం సిద్దిపేట జూలై 27:**



ఈ రోజు సోమవారం రోజున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో దివ్యాంగుల స్వేచ్ఛా సంఘం మరియు అనుబంధ సంఘమైనటువంటి ఎంపీఆర్డి సంఘాలు పాల్గొనడం జరిగినది. ఓకే దివ్యాంగుడికి స్కూటీ మరియు బిజినెస్ ఆటో ఇవ్వడం ఏంటని అధికారులను ప్రశ్నించడం జరిగింది. తదుపరి ఈరోజు ప్రజావాణి కార్యక్రమం రద్దు కావడం కారణంగా సంబంధిత అధికారికి లెటర్ ఇవ్వడం జరిగింది. ఇకమీదట ఏ దివ్యాంగునికైనా అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఎంపీ ఆర్డీ అనుబంధాల సంఘాల నాయకులు స్పష్టంగా తెలపడం జరిగింది కావున వెంటనే డి డబ్ల్యు పై ఎంక్వయిరీ చేయించి సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం లింగం అనే దివ్యాంగునికి గత ఆరు నెలల్లో హుస్నాబాద్ లో రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ చేతులపై నుండి జూపిటర్ వెహికల్ స్కూటీ అందజేయడం జరిగింది. మరియు ఈ మధ్యకాలంలో డిడబ్ల్యూ చేతులపై నుండి బిజినెస్ ఆటో ఇవ్వడం జరిగింది అందువలన జిల్లాలో ఉన్న దివ్యాంగులందరూ ఏమైపోతారు. ఒకే వ్యక్తికి రెండు వాహనాలు ఇస్తే అర్హులైన దివ్యాంగులు అన్యాయమైపోతున్నారని ఈరోజు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం ఎంపీఆర్డి అనుబంధాల ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## నేటి నుంచి విత్తన విక్రయాలు....



**కొల్చారం, జూలై 27(అక్షరకలం):-**

నేటి నుంచి విత్తన విక్రయాలు ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడిన వర్షాభావం వల్ల వరిసాగు తగించి , ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు వీలుగా నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నేటి నుంచి ఈ నెల 29 వరకు మండల కేంద్రాల్లో విత్తనాలను విక్రయించనుంది. మొక్కజొన్న, కందులు, సజ్జ, కూరగాయలు తదితర విత్తనాలను అందుబాటులో ఉంచింది. రైతులంతా కొనుగోలు చేశాక బిల్లులు తీసుకోవాలి . ఈ రోజు కూల్చారం రైతు వేదికలో విత్తన మేళా కండక్ట్ చేయడం జరిగింది 28.7.26 రంగంపేట్ పాక్స్ వద్ద 29.8.2026 యేనగాండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుపబడును కావున రైతులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని అరుతడీ పంటలు వైపు మొగు చూపాలి.

## ముగ్గురు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి.....

**-పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది....**

**-ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.....**

**-మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....**

**మెదక్, జూలై 27(అక్షర కలం):**



మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు, జైపాల్‌రెడ్డి, కృష్ణమూర్తిలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పదోన్నతి పొందిన అధికారులకు ఎస్సై ర్యాంక్ చిహ్నాలను అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని, అధికారులు తమ విధులను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతల్లో రాణిస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఆర్‌ఓబి పనులు వేగవంతం చేయాలి

**-సర్వీస్ రోడ్లు, భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్, జూలై 27 ( అక్షర కలం ):**



కరీంనగర్--చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. సోమవారం నిర్మాణ పనులను పరిశీలించిన ఆమె, సర్వీస్ రోడ్లు, భూసేకరణ, డ్రైనేజీ తదితర అనుబంధ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌ఓబి పూర్తయితే కరీంనగర్--చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రైల్వే గేటు వద్ద నిరీక్షణకు ముగింపు లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.

### ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, జులై 27 (అక్షర కలం ) :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 250 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరి వద్దు.. ఆరుతడి పంటలే వేయండి

**-ఇంటిగ్రేటెడ్ వ్యవసాయంతో రైతులు అధిక ఆదాయం పొందాలి.....**

**-తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి......**

**-రైతులకు అందుబాటులో సమృద్ధిగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు.....**

**-జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం.....**

**-జిల్లా రైతులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి....**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్, జూలై 27(అక్షర కలం):-**

ప్రస్తుత ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల సాగును రైతులు విస్తృతంగా చేపట్టాలని, ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తన మేళాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.సోమవారం, కౌడిపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ , నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను రైతులు విస్తృతంగా సాగు చేయాలని సూచించారు.ప్రతి ప్రాంతంలోని నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి, ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.

**-నాణ్యమైన విత్తనం -- అధిక దిగుబడికి పునాది....**

నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది అనే లక్ష్యంతో రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. రైతులు తమ సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు అధిక సంఖ్యలో హాజరై, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాల మేరకు తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక రంగం, కూరగాయల సాగు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను కలిపి చేపడితే రైతులకు సంవత్సరం పొడవునా ఆదాయం లభిస్తుందని వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. కూరగాయల సాగు ద్వారా అనేక మంది రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉద్యానవన పంటలను సాగు చేస్తే ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు.పశు సంపద అభివృద్ధికి అవసరమైన మేత పంటల సాగుపై ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏ ఈ ఓ లు) ఉద్యానవన పంటలు, ప్రత్యామ్నాయ పంటలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు



తెలుసుకుని వారికి అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు, నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, రైతులకు అవసరమైన ప్రతి విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు.జిల్లాలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**-నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ......**

నర్సాపూర్ నియోజకవర్గంలో వర్ష పాతం చాలా తక్కువగా నమోదు అవుతుందని, వర్షాధార పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం కలెక్టర్, నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి లు విత్తన మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, అందుబాటులో ఉన్న విత్తనాలను పరిశీలించారు. రైతులకు అందిస్తున్న సేవలు, విత్తనాల నాణ్యత, సరఫరా ఏర్పాట్లపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకు మార్, నర్సాపూర్ ఆర్డీవోరామకృష్ణ ,వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం ద్వారా.....

**-రైతులు పారిశ్రామికవేత్తగా మారే అవకాశం.....**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్......**

**మెదక్, జూలై 17( అక్షర కలం):**

దంసోమవారం తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం పై రైతులకు కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు మహిపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు సమావేశం లో ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, రైతులు ప్రజాప్రతినిధులతో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు . ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అదనపు ఆదాయాన్ని, ఆర్థిక భద్రతను అందించే ముఖ్యమైన వ్యవసాయాధారిత, ఉద్యాన అనుబంధ రంగాలుగా చెప్పుకోవచ్చు అన్నారు. నిరుద్యోగ యువత, మహిళలు, రైతులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించబడతాయి అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, శాస్త్రీయ పద్ధతిలో శిక్షణా కార్యక్రమాల ఏర్పాటు చేస్తున్నట్లుఅదనపు ఆదాయం పెంపొందించే విధంగా తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తులకు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని యూనిట్ల ఏర్పాటుచేసుకోవాలన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తక్కువ



పెట్టుబడితో కుటీర పరిశ్రమగా పుట్టగొడుగుల సాగు. తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయ వనరులు. సమకూరుతాయన్నారు. ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖల ద్వారా అందే సబ్సిడీలు, శిక్షణ వివరాలు. సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి నుంచి రెండు రోజుల రచనా నైపుణ్యాల కార్యశాల

**-శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సృజనాత్మక రచన, స్క్రిప్ట్ రైటింగ్‌పై శిక్షణ**

**హుజూరాబాద్, జూలై 27 ( అక్షర కలం ):**

శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "సృజనాత్మక రచన ఽ స్క్రిప్ట్ రచనా నైపుణ్యాలు" అంశంపై నేడు, రేపు రెండు రోజుల కార్యశాల నిర్వహించనున్నట్లు కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరాదేవి తెలిపారు. కార్యశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, రచయితలకు సృజనాత్మక రచనపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పద్యం, కవిత, కథ, నవల, సినీ, జానపద, ప్రేరణాత్మక గేయ రచన, నాటకాలు, షార్ట్ ఫిల్మ్ స్క్రిప్ట్ రచన, వికీపీడియా రచన, తెలంగాణ భాషా-సంస్కృతి, ఆధునిక సాహిత్య ధోరణులు, జానపద గేయాల డాక్యుమెంటేషన్, పరిశోధన పద్ధతులపై




ప్రముఖ ఆచార్యులు, రచయితలు, నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. కార్యశాల ప్రారంభోత్సవానికి శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఓఎస్డీ డా. డి. హరికాంత్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్, తెలుగు విభాగాధిపతి డా. కె. పద్మావతి తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యశాల ద్వారా



విద్యార్థుల్లో రచనా నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన, భాషా సామర్థ్యం, పరిశోధనా దృక్పథం, డిజిటల్ రచనా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలి

**-ఐడెంటిటీ కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల స్థలం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎక్కటి సంజీవరెడ్డి**



**జమ్మికుంట, జూలై 27 (అక్షర కలం ):**

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారికి ఐడెంటిటీ కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల స్థలం వంటి సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ (ఞఖఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ ఆదేశాలపై సోమవారం జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 8 నుంచి 22 వరకు కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగుల జేఏసీ, జిల్లాల ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 20న జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని టీయూఎఫ్ కమిటీ ముందు స్పష్టమైన డిమాండ్లు ఉంచినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రాణత్యాగం చేసిన, జైలు శిక్ష అనుభవించిన, ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులను ఆలస్యం చేయకుండా గుర్తించాలని కోరారు. జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే టీయూఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి, రచ్చ గణేష్, పతకాల ఓదెలు, కొంగరి రవీందర్, ఎభూషి ఓదెలు, బిట్ల రమేష్, మంకాలి రామ్, రావుల రాజబాబు, ఎజ్జ తిరుపతి, కంకణాల సమ్మిరెడ్డి, ఏగీత కొమురయ్య, పోచాల వెంకన్న, బొలవెన ఎర్రయ్య, బండారి సమ్మయ్య, కునమల్లా రాజేందర్, సీమంతుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 27:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన ఆముర్ల కృష్ణ తనకు ఆర్థిక స్తోమత లేదని, తన పిల్లలకు జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గాండ్ల మల్లేష్, గాండ్ల తిరుపతి తమ తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దొంగ పట్టాను రద్దుచేసి తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సురిమిల్ల పెద్దయ్య తన పేరిట గ్రామ శివారులో ఉన్న భూమి విస్తీర్ణం ఆన్ లైన్ లో తక్కువగా నమోదు అయిందని, వివరాలను పరిశీలించి సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన కె కృష్ణవేణి తాను గురుకుల పాఠశాలలలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నానని, ఈ సంవత్సరం ఆటో రెన్యువల్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేశం ప్రమాదంలో గాయపడి వెన్నుపూస దెబ్బతిందని, తనకు బండి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన బానోత్ రాజు తాను దివ్యాంగుడిని అని, తనకు తెలియకుండా తన భూమిని నకిలీ పత్రాల ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన రవికుమార్ తాను, తన భార్య దివ్యాంగులమని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు



ఇప్పించి అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమల్ల అరుణ్ కుమార్ తన తండ్రి గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తూ మరణించారని, కారుణ్య నియామకం క్రింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 27:**

ఉపాధ్యాయులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, కార్యాచరణ ఆధారిత బోధన, వినూత్న బోధనా పద్ధతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థిలో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఎంపికైన ఫౌండేషన్ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పిజిఐ సూచికలలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. 3 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో బోధన--అభ్యాస ప్రక్రియను మరింత ప్రభావవంతంగా రూపొందించడం, విద్యార్థులలో ప్రాథమిక నైపుణ్యాలను



పెంపొందించడం, తరగతి గది నిర్వహణలో ఆధునిక విధానాలను అమలు చేయడం వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు, నిపుణులు సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జంబోజు సత్తయ్య, హాజీపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ఎంఐఎస్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు, ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహణ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా స్వీకరించి బాధితులతో మాట్లాడారు ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులతో తక్షణం సంప్రదించి చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా పరవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నమ్మకం పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమైనది ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మంగళవారం నుంచి శనివారం వరకు అన్ని పని దినాలలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చు ఎక్కడైనా న్యాయం జరగలేదని భావిస్తే జిల్లా స్థాయిలో మమ్మల్ని సంప్రదించాలని తెలిపారు భూమి వివరాలు ఆస్తి సమస్యను కుటుంబ కలహాలు వంటి అంశాల్లో చట్టపరమైన పరిష్కారమే



తీసుకొస్తామని స్పష్టం చేశారు ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయి నిరంతరం సమీక్షించుకుంటూ మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తామని తెలిపారు సోమవారం అందిన ఫిర్యాదుల వివరాలు:భర్తల హరాస్మెంట్ కి సంబంధించి 2, గొడవలకు సంబంధించి 5, భూ వివాదాలకు సంబంధించి 16 కుటుంబ వివాదాలకు సంబంధించి 1 ఇతర సమస్యలు 2 ప్రజావాణి కి అందాయి ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు

## జర్నలిజం సర్టిఫికేట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్, జూలై 27 (అక్షర కలం):**




కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఢ సైన్స్ కళాశాల లో 2026--27 విద్యా సంవత్సరానికి జర్నలిజం ఢ మాస్ కమ్యూనికేషన్ సర్టిఫికేట్ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 3లోపు కళాశాల తెలుగు విభాగంలో దరఖాస్తులు సమర్పించాలని కోర్సు కన్వీనర్ డా. బూర్ల చంద్రశేఖర్ కోరారు. మరిన్ని వివరాలకు కళాశాల తెలుగు విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఆరుతడి పంటలే సాగు చేయాలి : వ్యవసాయ అధికారి



**ఇల్లందకుంట, జూలై 27 (అక్షర కలం):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ సూచించారు. సోమవారం సిరిసేడు రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాలో రైతులకు అవగాహన కల్పించారు. నీటి వసతి లేని రైతులు పప్పుదినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగుతో మంచి లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సంగీత, రాకేష్, మమత, రైతులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేయాలి

**- రైతువేదికలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు**



**జమ్మికుంట, జూలై 27 (అక్షర కలం):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 27 నుంచి 29 వరకు ఆబాది జమ్మికుంట రైతువేదికలో కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇతర పంటల విత్తనాలు అవసరమైన రైతులు రైతువేదిక లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. పత్తి పంటలో బెట్ట పరిస్థితులు కనిపిస్తే 19-19-19 లేదా 13-0-45 ఎరువులను నానో యూరియాతో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

## పీఏసీఎస్ డైరెక్టర్ బాలముకుందంకు ఆరెకటికె సంఘం ఘన సన్మానం



**గండీడ్. జులై 27.అక్షర కలం :**

గండీడ్ మండలానికి చెందిన బాలముకుందం ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్‌గా నియామకం పొందిన సందర్భంగా ఆరెకటికె సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతినిధులు బాలముకుందంకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. బాలముకుందం పీఏసీఎస్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఆరెకటికె సమాజానికి గర్వకారణమన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో బాలముకుందం విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహమ్మదాబాద్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామ్‌లాల్, జె. వీరాజీ, ఉమ్మడి గండీడ్ మండల ఆరెకటికె సంఘం నాయకులు వెంకటేష్, శంకర్, రాజు, మహేందర్, నవీన్‌తో పాటు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక

# గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ఇంటర్వ్యూలు

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**



గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు మరియు డెమోలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ ఒ అప్లికేషన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ విభాగాలలో గద్వాలలో ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు, ఎన్ఇటి/ ఎస్ఎల్ఇటి/ఎస్ఇటి / పిహెచ్. డి. సర్టిఫికెట్లు మరియు ఇతర ఆధార పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ మరియు డెమో నందు అభ్యర్థుల బోధనా నైపుణ్యం, విద్యా అర్హతలు, ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.

# గోనుపాడులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో అవకతవకలు

**-కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు**



**గద్వాల్ టౌన్ అక్షరకలం.**

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గద్వాల మండలం గోనుపాడు గ్రామానికి చెందిన సుమారు 20 మంది బాధితులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని, నిజంగా నివాసం లేని నిరుపేదలు, అర్హులైన కుటుంబాలను పక్కనపెట్టి ఇప్పటికే సొంత ఇళ్లు ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు.ఏళ్లుగా అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో జీవనం సాగిస్తున్న తమలాంటి పేద కుటుంబాలకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన ఎంపిక ప్రక్రియపై జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, అర్హతల జాబితాను బహిర్గతం చేసి, అనర్హుల కేటాయింపులను రద్దు చేసి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపత్రంపై వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ, శ్రీనివాసులు, బేబీ రాజు, నరసమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నెట్టెంపాడు మోటార్లు వెంటనే ఆన్ చేయాలి

**- బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి బాస్ హనుమంతు నాయుడు**

**గద్వాల టౌన్, అక్షర కలం**




జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం మోటార్లను ప్రారంభించకపోవడం దారుణమని గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టుకు ప్రస్తుతం 27,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోందని, ప్రాజెక్టులో ఇప్పటికే 7.2 టీఎంసీల ల నీటి నిల్వ చేరిందని తెలిపారు. ఈరోజు సాయంత్రం లేదా రేపు గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులే చెబుతున్నారని అన్నారు. వెంటనే నెట్టెంపాడు మోటర్లు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వరద నీరు వస్తున్న సమయంలో గద్వాల రైతులకు నీళ్లు అందించకుండా, ఈ నీటిని శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని పోతిరెడ్డిపాడుకు తరలించేందుకే ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. "ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. వరద వచ్చినప్పుడు నీటిని ఎత్తిపోయకుండా కిందికి జారవిడుస్తుంది" అని విమర్శించారు.తక్షణమే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని మోటార్లను ప్రారంభించాలి,గూడెందొడ్డి రిజర్వాయర్ 1.2 టీఎంసీలు, ర్యాలంపాడు రిజర్వాయర్ 4 టీఎంసీలను లను వెంటనే నింపాల, జూరాల కుడి కాలువలకు పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గద్వాల రైతుల ప్రయోజనాలను కాపాడాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుతో లబ్ధి పొందాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 27:**

ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఇప్పటివరకు తక్కువ వర్షపాతం నమోదు అయిందని, రాబోవు 3 నెలలలో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించాలని తెలిపారు. మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. బెల్లంపల్లి మండలం గురజాల గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతులు ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం



జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మండల తహశీల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారి నుండి సేకరించి బూత్ స్థాయి అధికారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను సంరక్షించుకోవాలి.

**-తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా చర్యలు.**

**-బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి.**

**-పీఎం ఇంటర్న్ షిప్ పథకంపై అవగాహన అవసరం.**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్ మరియు శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం గురించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్, శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాలల సంరక్షణకు ముందుండాలన్నారు. ఈనెల 29న ఎంపీడీవోలు చైర్మన్ గా తమ మండలాల్లో ఎల్ నినో, జలసిరి, విబిజి రాంజీ, విద్య, తదితర అంశాలపై మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు ఫలితంగా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, శిక్షణ సమయంలో స్టైఫండ్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పథకానికి సంబంధించిన గోడపత్రికలను పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, డిడబ్ల్యూఓ సునంద, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రీ సర్వేకు సహకరించాలి

**-పేద రైతులను ఇబ్బంది పెట్టొద్దు.. 663 సర్వే నంబర్‌పై స్పష్టత ఇవ్వాలి**

**-నంచర్లలో అవగాహన సమావేశంలో వక్తల విజ్ఞప్తి**

**మహమ్మదాబాద్, జులై 27 (అక్షరకలం):**

భూభారతి రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రైతులు, భూ యజమానులు సహకరించాలని అధికారులు కోరారు. రీ సర్వే ద్వారా గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, రహదారులు, ఇతర ప్రజా ఆస్తుల సరిహద్దులను కచ్చితంగా గుర్తించి భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా రీ సర్వే ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం భూభారతి భూ రీ సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎస్. గాయత్రిదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ అశోక్, తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఐ మహమ్మద్ ఫాయాజ్ అహ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి భూ యజమాని తమ భూములకు సంబంధించిన వివరాలను సర్వే బృందానికి అందించి, రీ సర్వేకు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. భూముల హద్దులు, సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలను పక్కాగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా సర్వే బృందానికి సహకరించాలని కోరారు. 663 సర్వే నంబర్‌పై స్పష్టత ఇవ్వాలి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ మాట్లాడుతూ నంచర్ల గ్రామంలోని 663 సర్వే నంబర్ పరిధిలో గతంలో ప్రభుత్వం పలువురు నిరుపేదలకు సాగు కోసం భూములు కేటాయించిందని తెలిపారు. ఆయా భూముల్లో పేద రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు ఆ భూములను అటవీ భూములుగా పేర్కొంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతుల భూముల విషయంలో ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి



స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి రీ సర్వేలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని భూముల వాస్తవ పరిస్థితిని గుర్తించాలని కోరారు. రైతుల హక్కులను పరిరక్షిస్తూ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda-508 001 (Telangana) Printed at Pittale Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda 508 001. (Telangana) Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955